చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

బిలాల్‌పూర్‌లో చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న డీడీఎస్ ప్రతినిధి వినయ్ కుమార్

కోహీర్, ఫిబ్రవరి 4 : చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని డీడీఎస్ ప్రతినిధి వినయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో డీడీఎస్ ఆధ్వర్యంలో పాత పంటల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొర్రలు, మినుములు, రాగులు, తైదలు, సజ్జలు, జొన్న, తదితర చిరుధాన్యాల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. డీడీఎస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శైలజ మాట్లాడుతూ రసాయన ఎరువులను వినియోగించడం తగ్గించాలని సూచించారు. వేపనూనె, బెల్లంతో కషాయా న్ని తయారు చేసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువులతో పంటలను పండిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లకు పూజలు నిర్వహించి పాతపంటల జాతరను ప్రారంభించారు. కార్యక్రమం లో చుక్కమ్మ, శ్రీలయ, సంపత్, ప్రహ్లాద్, తదిత రులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ఎస్సీ,ఎస్టీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న తుడుము సుభాష్

మునిపల్లి, ఫిబవరి 4 : గ్రామం లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న మునిపల్లి మండల పరిధిలోని ఖ మ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్య దర్శిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి గ్రామస్తుడు తుడుము సుభాష్ మంగళవారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పంచాయతీ రాజ్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మంజూరైన బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఖమ్మంపల్లి పం చాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దళితుడైనందుకేనా.. : గ్రామంలో అభి వృద్ధి పనులు చేసింది ఓ దళితుడైనందుకేనా బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తుడుము సుభాష్ తెలిపారు. ఖమ్మంపల్లిలో ప్రభుత్వ పాఠశాల ప్రహారీ నిర్మాణం చేపట్టినట్లు అన్ని అధారాలు ఉన్న ప్పటికీ కేవలం దళితుడైనందుకే బిల్లులు మంజూరు చేయడం లేదన్నారు. ఉన్నత అధికారులు సైతం బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్లను ధ్వంసం చేయడంపై స్థానికుల ఆగ్రహం

బొల్లారం ఐడీఏ కాలనీలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

జిన్నారం, ఫిబ్రవరి 4: మిషన్‌భగీరథ పనుల కోసం రోడ్లను జేసీబీతో ధ్వంసం చేయడంపై బొల్లారం మున్సిపాలిటీలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఐడీఏ బస్తీలో ఇటీవల కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లను మిషన్‌భగీరథ అధికారులు జేసీబీ యంత్రంతో ధ్వంసం చేయడంపై స్థానికులు మండిపడ్డారు. ప్రణాళికాబద్ధంగా రోడ్లు నిర్మాణం చేసినప్పటికీ ఎలాంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా మిషన్‌భగీరథ పైప్‌లైన్ కోసం సీసీ రోడ్లను ధ్వంసం చేయడం వల్ల ప్రజాధనం వృథా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు

ఉద్యానవన పంటలసాగుపై అవగాహన

ఉద్యానవన పంటలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

హత్నూర, ఫిబ్రవరి 4 : హత్నూర మండలం కాసాల రైతువేదికలో మంగళవారం ఉద్యానవన పంటలసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పండ్లతోటలు, కూరగాయల సాగుపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అదేవిధంగా చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రైతులు పెరటితోటల పెంపకం, ఉద్యానవనసాగుపై ఆసక్తి కనబర్చాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రాహుల్, ఏడీఏ రమాదేవి, డాక్టర్ సరిత, ఏవో శ్రీనివాస్‌రావు, ఉద్యాన వన అధికారిని సమత, ఏఈవో మహేందర్, రమేశ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 4 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిద్దిపేట ఏసీపీ మధు సూచించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్‌లో ప్రజల రక్షణ,సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రత కల్పనలో భాగంగా మంగళవారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.అంతకు ముందు కాలనీలో నార్కోటిక్స్‌డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేశారు. సీఐలు ఉపేందర్,వాసుదేవరావు,విద్యాసాగర్,శ్రీనివాస్,దుర్గా,ఎసైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాలిటీలో శానిటేషన్ డ్రైవ్

జిన్నార, ఫిబ్రవరి 4 : మండలంలోని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, బీరప్పబస్తీ కాలనీలో చేపడుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. మంగళవారం కాలనీలో కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ పర్యటించారు. రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాలతో పాటు చెత్త సేకరణ ప్రక్రియలను ఆయన పర్యవేక్షించారు. మున్సిపాలిటీలో స్వచ్ఛత కార్యక్రమాలకు స్థానికులు సహకరించాలని కమిషనర్ కోరారు.

గుమ్మడిదల/జిన్నారం : జిన్నారం పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్ ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

నారాయణఖేడ్ : ఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

వట్‌పల్లి : వట్‌పల్లిలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లను మందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్‌తో సంగారెడ్డి జిల్లాలో మంగళవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి ఆయాపోలీస్‌స్టేషన్ల తరలించారు. ఈసందర్భంగా పలువురు మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారులో సీఎం రేవంత్‌రెడ్డి మాటతప్పారని మండిపడ్డారు. తాము లక్షలో ఖర్చు చేసిన బిల్లులు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, ఫిబ్రవరి 4

జహీరాబాద్ : మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన జహీరాబాద్ రూరల్ పోలీసులు

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అబ్రహం మాదిగ

జహీరాబాద్, ఫిబ్రవరి 4 : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అబ్రహం మాదిగ కోరారు. మంగళవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాలు విద్య, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక రంగాల్లో ఎదిగేందుకు ఎస్సీ వర్గీకరణే ఏకైక మార్గమన్నారు. ఈ మహాప్రదర్శనకు మండలంలోని మాదిగలు, ఉపకులాల అధిక సంఖ్యలో హాజరై విజయంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఉల్లాస్ మాదిగ, నాయకులు సురేశ్, సురేశ్, అర్. సంపత్, ప్రభాకర్, విజయ్‌కుమార్, ఏసు రత్నం, స్వామిదాస్, సుందర్, లాజర్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్గి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై విచారణ

విచారణ చేపడుతున్న డీఎల్పీవో అమృత

జహీరాబాద్, ఫిబ్రవరి 4: న్యాల్‌కల్ మండలంలోని మల్గి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై మంగళవారం జహీరాబాద్ డివిజన్ పంచాయ అధికారి అమృత విచారణ చేపట్టారు. ఇటీవల స్థానిక గ్రామ నాయకులు, ప్రజలు పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ అవినీతి, అక్రమాలను పాల్పడ్డారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మల్గి గ్రామాన్ని డీఎల్పీవో అమృత సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాయలంలో పలు రికార్డులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఆరోపణలో భాగంగా ఇంటి, వాణిజ్య పన్నుల వసూలులో దుర్వినియోగానికి పాల్పడ్డారని, అక్రమంగా మరణ ధ్రువీకరణ పత్రాలు జారీతో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్ల జారీ, ఇండ్ల నిర్మాణ అనుమతి కోసం అధికంగా డబ్బులు వసూలు, విధులకు సక్రమంగా హాజరుకాకపోవడంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శిపై చేపట్టి విచారణను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని డీఎల్పీవో అమృత పేర్కొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

గుండ్లమాచునూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుభాశ్

హత్నూర, ఫిబ్రవరి 4 : హత్నూర మండలం గుండ్లమాచునూర్‌లో మంగళవారం హత్నూర ఎస్సై సుభాష్ సైబర్‌క్రైమ్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ సమాజంలో సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయని, వాటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, కొత్తనంబర్ల నుంచి ఫోన్లువస్తే స్పందించవద్దన్నారు. కొత్తకొత్త ఏజెన్సీలపేర్లు చెపుతూ తమసంస్థల్లో పెట్టుబడులు పెడితే అధికలాభాలు వస్తాయని ఆశ చూపి ప్రజలను మోసంచేస్తున్నారని, అలాంటి వ్యక్తులపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన సూచనలు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మగ్దూం మోహియుద్దీన్‌కు నివాళి

మగ్దూం మోహీయుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : ఎస్టీయూటీఎస్ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మగ్దూం మోహీయుద్దీన్ జయంతిని మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్‌లు మాట్లాడుతూ ఎస్టీయూటీఎస్‌ని స్థాపించిన మగ్దూం మోహియుద్దీన్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కవిగా, కార్మిక నాయకుడిగా చేసిన సేవలను కొనియాడారు. ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమేశ్ కుమార్, జిల్లా, మండల నాయకులు రమణ కుమార్, అంజద్ అలీ, ప్రతాప్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమేద్దాం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

క్యాన్సర్‌పై అవగాహన తారా కళాశాల కల్పిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : సమాజం నుంచి క్యాన్సర్‌ను తరిమేద్దామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాల ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో డీఏం అండ్ హెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవితో కలిసి జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ గాయత్రిదేవి, సహాయ వైద్యాధికారి డాక్టర్ శశాంక్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తారా ప్రభుత్వ కళాశాలలో..

స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, జీవశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్‌పై అవగాహన నిర్వహించారు. స్థానిక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణాబాయి ప్రారంభించారు.

అవగాహన కల్పిస్తున్న జడ్జి రమేశ్

పంచవటీ క్షేత్రంలో భక్తుల పూజలు

రాఘవపూర్ సిద్ధి సరస్వతీదేవి పంచవటీ క్షేత్రంలో సరస్వతీదేవి పల్లకీని ఊరేగింపు చేపడుతున్న భక్తులు

-జహీరాబాద్, ఫిబ్రవరి 4

నాయీ బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీని ఎన్నుకుంటున్న నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు

పుల్కల్,ఫిబ్రవరి 4 : మండల కేంద్రమైన పుల్కల్ గ్రామ నాయీ బ్రాహ్మణ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా నర్సింహులు,అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యాక్షుడిగా చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి రమేశ్, ప్రచార కార్యదర్శి కృష్ణ, సంయుక్త కార్యదర్శి రవీందర్, సలహాదారులు సాయికుమార్, శ్రీకాంత్, మల్లేశం, రాజు, రాములు, భాస్కర్, బక్కప్పలను సంఘ సభ్యులుగాఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం, ఉపాధ్యక్షుడు వీరన్న, ప్రధాన కార్యదర్శి రాజారామ్, కోశాధికారి సత్తయ్య ఉన్నారు.

బాలిక విద్యను ప్రోత్సహించాలి

జిన్నారం: వావిలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో మొక్క నాటుతున్న అధికారులు

జహీరాబాద్, ఫిబ్రవరి 4 : బాలిక విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్ష రూపుమాపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మహిళా శిశు సంక్షేమ – మహిళా సాధికారత జిల్లా సమన్వయ కర్త పల్లవి అన్నారు. మంగళవారం న్యాల్‌కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బేటీ బచావో–బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, వారి పేర్ల మీద మొక్కలను నాటించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో అంజమ్మ, వైద్యాధికారి అమృత్‌రాజ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

జిన్నారం,ఫిబ్రవరి4: బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమంలోపై ఐసీడీఎస్ అదనపు అధికారి, పోలీస్ అధికారులు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, మొక్కలను నాటారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ అదనపు అధికారి మీరాబాయి, హెచ్ఎం విజయ్‌కుమార్, ఏఎస్సై సుధీర్‌కుమార్ బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన కలిగించారు. విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహమతులు అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బొబ్బిలి ప్రసాద్, గణేశ్ రాజారావు, శర్మ, మాధవీలత, విజయలత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 4 : కంది కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఏడీఏ నూతన్‌కుమార్ అన్నారు. మంగళవారం మార్క్‌ఫెడ్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా కోనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలన్నారు. వ్యవసాయ మండల అధికారి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

జిన్నింగ్ మిల్‌లో అగ్నిప్రమాదం

అందోల్, ఫిబ్రవరి 4 : మండలంలోని ఎర్రారం శివారులోని వైభవ్ మురుగన్ జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం సాయంత్రం మిల్లులోని ఒక యంత్రంలో ఎగిసిపడి నిప్పుర వ్వతో మంటలు చెలరేగి..యంత్రాలన్నింటికీ మంటలు వ్యాపించి, మిల్లులో ఉన్న పత్తి అగ్నికి ఆహుతైపోయాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఫైర్ ఇంజిన్‌తో మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1.50 కోట్లు నష్టం వాటిల్లిందని మిల్లు యజమానులు భాస్కర్ గుప్తా, శంకర్ గుప్తా, తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక సాయం

కోహీర్, ఫిబ్రవరి 4 : మండలంలోని పీచెర్యాగడి తండాకు చెందిన రమావత్ రాజు(28) మృతి చెందాడు. మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ప్రసాద్‌రెడ్డి అంత్యక్రియల కోసం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా కృష్ణ

జహీరాబాద్, ఫిబ్రవరి 4 : గ్రామ పంచాయతీ కార్మికుల సీఐటీయూ మండల అధ్యక్షుడిగా కృష్ణను ఎన్నుకున్నట్లు జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి మహిపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎండీ ఖలీల్, కార్యదర్శులుగా మొగులమ్మ, లలితమ్మ, కోశాధికారిగా శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా జయరాజ్, తిరుమలేశ్ తదితరులను ఎన్నుకున్నారు.

కార్పొరేటర్ పూజలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 4 : పంచముఖి ఆంజనేయస్వామి వార్షికోత్సవాల్లో భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో పంచముఖి ఆంజనేయస్వామి 10 వ వార్షికోత్సవంలో సింధూఆదర్శ్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ కమి టీ సభ్యులు నందగోపాల్, మధుసూదన్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీలత, రజిత, యూత్ నా యకులు సుధాకర్, వెంకట్‌రెడ్డి, విజయ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడికి సన్మానం

గుమ్మడిదల, ఫిబ్రవరి 4 : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిని బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు నూతనంగా ఎన్నికైన మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నవీన్‌ను మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సీజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన శాలువాతో సన్మానించారు. సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు గడువు పెంపు

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో ప్రవేశం పొంది ఏప్రిల్, మే నెలలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వివరాలకు జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వెంకట స్వామిని 8008403635ని సంప్రదించాలని కోరారు.

గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

పుల్కల్, ఫిబ్రవరి 4 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు గడువు ఈ నెల 6 వరకు పొడిగించామని సంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ఆగమయ్య తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చేరేందుకు గడువు పొడిగింపును నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురుకుల పాఠశాల,కళాశాలల్లో ఉచిత ఆంగ్ల విద్య, ఉచిత పుస్తకాలు,నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు క్రీడలు నిర్వహిస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్‌కు పునాదులు వేస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

7న జాబితా ప్రదర్శిస్తాం

సిద్దిపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 4: గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిపరేషన్‌కు సంబంధించి మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 28, సెప్టెంబర్ 2024న రాష్ట్ర ఎన్నికల సంఘం వార్డు వైస్‌గా ఓటరు జాబితాను విడుదల చేసిందన్నారు. ఆ సమయంలో కొన్ని కారణాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 64 గ్రామపంచాయతీ ఓటరు జాబితాను ప్రచురణ చేయలేద న్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న జిల్లాలోని 17 గ్రామపంచాయతీల ఓటరు జాబితాను ఈ నెల 3న గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. బుధవారం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సిద్దిపేట రూరల్(15 జీపీలు),కొండపాక(1),అక్కన్నపేట(1) జీపీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి 17 గ్రామపంచాయతీల ఓటర్ల జాబితాను అందిస్తామన్నారు. 5వ తేదీన వరకు అభ్యంతరాలు స్వీకరించి జిల్లా పంచాయతీ కార్యాలయం ద్వారా ఆలో తేదీన పరిష్కరించి 7న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో భేటీ

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఎంపీడీవో రామలింగం

చౌటకూర్, ఫిబ్రవరి 4: గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అధికారులు మంగళవారం సమావేశం నిర్వహించారు. మండల కేంద్రమైన చౌటకూర్‌లోని కొత్త ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత నవంబర్ నెలలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా మొదటి అనుబంధాన్ని పంచాయతీ కార్యాలయాల్లో పబ్లిష్ చేశామన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల అనంతరం రెండో అనుబంధంతో పంచాయతీ కార్యాలయాల్లో మరో మారు జాబితాను ఉంచామన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, లిఖిత పూర్వకంగా అందజేయాలని ఎంపీడీవో రామలింగం సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, ఫిబ్రవరి 4 : గ్రామ పంచాయతీ రెండో విడత అదనపు ఓటరు జాబితాపై నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశంలో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితాపై చర్చించినట్లు ఎ